



## పెరిగిన బస్ పాస్ మరియు బస్ చార్జులని వెంటనే తగ్గించలి ఎస్ ఎఫ్ ఐ

**ఉచిత బస్ పథకం వళ్ల విద్యార్థులకు భారమా??**

**చేర్యాల, జూన్ 11 (సిద్దిపేట పవర్)** భారత విద్యార్థి ఫెడ్రేషన్,ఎస్ ఎఫ్ ఐ చేర్యాల కొత్త బస్టాండ్ ఎదురుగా రాష్ట్ర ప్రభుత్వం దిష్టి బొమ్మ దగ్ధం చేశారు.. దాని అనంతరం ఎస్ ఎఫ్ ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి తడూరి భరత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనుకకి తీసుకోవాలని ఉచిత బస్ పథకం పెట్టు విద్యార్థులకు భారం వేస్తూ విద్యార్థుల దగ్గర వస్సులా. గథ ప్రభుత్వం చేసిన వైఖ్యరి అవ్లంబిస్తున్నారు ఆదే గతి మీకు కూడా పట్టుంది అని వారు హెచ్చరించారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత బస్ పాస్ లను అందించాలని వారు కోరారు బస్ పాస్ ధరలను తగ్గించే వరకు పోరాడటం ఆపము అని రాష్ట్ర ప్రభుత్వముని గద్ద దించే వరకు ఉద్యమం ఆపము అని వారు హెచ్చరించారు ఈ కార్యాక్రమంలో ఎస్ ఎఫ్ ఐ చేర్యాల డివిజన్ నాయకులు నాగపురి కిరణ్,సంజయ్, రాజు అఖిల్ తదితర్లు పాలుగున్నారు

## బాధలోనూ.. అవయవదానం చేయడం స్ఫూర్తిదాయకం

**చిన్నకోడూర్, జూన్ 11(సిద్దిపేట పవర్):** ఉత్తమ పట్టు రైతు అయినటువంటి పెద్దోళ్ల ఐలయ్య కుమారుడు వెంకటేష్ అకాల మరణం చెందడం బాధాకరమని.. దుఃఖంలోనూ అవయవాలు దానం చేయడం వారి గొప్ప మనసును చాటుతుందని.. పట్టు పరిశ్రమ శాఖ సీనియర్ శాస్త్రవేత్తలు ప్రవీణ్ కుమార్, వినోద్ కుమార్ యాదవ్, రాఘవేంద్ర, ఏడి ఇంద్రసేనారెడ్డిలు అన్నారు. బుధవారం మండల పరిధి చంద్లాపూర్ లో జిల్లా పట్టు రైతుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు ఐలయ్యను వారు పరామర్శించి సంతాప సభ నిర్వహించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టు సాగులో ఎంతో ఆదర్శంగా నిలిచిన రైతులు ఐలయ్య,, నరసింహులు కుటుంబంలో ఇలాంటి సంఘటన జరగడం విషాదకరమన్నారు. చిన్నతనంలోనే వారి కుమారుడు మృతి చెందినప్పటికీ మరొకరికి జీవం పోసేలా అవయదానం చేసి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ జిల్లా అధికారి రేణు శర్మ, అధికారి సూరయ్య, జిల్లా పట్టు రైతులు ,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్ తో మండల నాయకులు

**కేసీఆర్ ను ఇబ్బంది పెడితే రాష్ట్రాన్ని ఇబ్బంది పెట్టినట్టే.. శనిగరం లక్ష్మణ్**

**చేర్యాల, జూన్ 11 (సిద్దిపేట పవర్)**

కాళేశ్వరం ప్రాజెక్టు కోసం ఈరోజు BRK భవన్ లో కేసీఆర్ కి జరిగిన విచారణ కి కేసీఆర్ కి మద్దతుగా చేర్యాల మండల బి.ఆర్. ఎస్ నాయకులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా మండల నాయకులు అయిన శనిగరం లక్ష్మణ్ మాట్లాడుతూ ఈరోజు మేము ఎర్రవెల్లి నుండి కేసీఆర్ తో పాటే BRK భవన్ వరకు వెళ్ళి ఆయనకు మద్దతుగా నిలిచామనీ తెలిపారు.. అదే విధంగా తెలంగాణ లో కాళేశ్వరం నిర్మించి ప్రపంచ దృష్టిని రాష్ట్రం వైపు తిప్పిన కేసీఆర్ నీ విచారణ పేరుతో ఇబ్బంది పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వ నియంత ధోరణికి తార్కాణమని శనిగరం లక్ష్మణ్ గుర్తు చేశారు..



మీరు ఎన్ని ఇబ్బందులకు గురి చేసిన ఆయన తట్టుకొని నిలబడతారు అని, మా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పిలుపు మేరకు మేము అందరం ఇక్కడికి వచ్చామని లక్ష్మణ్ తెలిపారు..మా ఎమ్మెల్యే దురదృష్టశవత్తు ఈరోజు ఆసుపత్రి లో చేరారు అని, ఆయన కూడా త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నామని లక్ష్మణ్ తెలిపారు.. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దాసు, యూత్ అధ్యక్షులు రాజేష్ మరియు మండల నాయకులు పాల్గొన్నారు..

## పేదరికాన్ని జయించే ఆయుధం విద్య మాత్రమే



**దుబ్బాక :11 జూన్** పేదరికం జయించడానికి, అట్టడుగు స్థాయి నుండి ఎవరెస్ట్ శిఖరం అధిరోహించడానికైన కావాల్సిన ఏకైక ఆయుధం విద్య మాత్రమేనని అఖిల రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తౌడ సత్యనారాయణ పేర్కొన్నారు. దుబ్బాక పట్టణంలో గురుకులాల్లో అడ్మిషన్స్ పైన అఖిల రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తౌడ సత్యనారాయణ,సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వనజ తో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అసమానతలు తొలగిపోవడానికి విద్య ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి గురుకులాల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని అంది పుచ్చుకొని సామాజికంగా ఆర్థికంగా ఎదగడానికి ఉపయోగించుకోవాలని కోరారు. జ్ఞానమే సమాజంలో మన స్థాయిని నిర్ణయిస్తుందని, జ్ఞానాన్ని అర్జించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న విద్య అవకాశాలను అందిపుచ్చుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు కూడా దక్కుతాయని పేర్కొన్నారు. యువత అనేక వ్యసనాలకు బానిసలుగా మారి భవిష్యత్తును వృథా చేసుకుంటున్నారని , వాటన్నింటి నిర్మూలనకు విజయ్ సరైన ఔషధమని పేర్కొన్నారు. విద్య ద్వారా మంచి చెడుల విచక్షణ తెలుస్తుందని తద్వారా సమాజంలో జీవించడానికి అవసరమైన మౌలిక విషయాలను అవగాహన చేసుకోవడానికి వీలు కుదురుతుందని అన్నారు. సమాజంలో మార్పుకు నాంది పలికిన అంబేద్కర్,పూలే విద్య ద్వారా మాత్రమే ప్రపంచ చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. కావున ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్య మరియు సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని, గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థులు జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల, లచ్చపేట మోడల్ స్కూల్, పెద్ద చీకోడు తదితర గ్రామాలలో అడ్మిషన్ ప్రక్రియ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కొరివి వినయ కళ,డాక్టర్ జి ఆర్ రమాదేవి, డాక్టర్ ఆర్ సుహాసిని, ఫౌండేషన్ సభ్యులు చెన్నరాజు, సాగర్, అనిల్, రమేష్, స్వామి, రవి, విజయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతో సిద్దిపేట అభివృద్ధి మరింత వేగవంతం

- సిద్దిపేట అభివృద్ధికి 2 కోట్ల 60 లక్షలు నిధులు మంజూరు
- సిద్దిపేట నియోజకవర్గంలో కొత్త గ్రామ పంచాయతీల అభివృద్ధికి కోటి 80 లక్షలు
- కొత్త అంగన్వాడీల అభివృద్ధికి 80 లక్షలు నిధులు.
- నిధులు మంజూరు చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ .



**సిద్దిపేట పవర్;**

సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధికి 2 కోట్ల 60 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయిందని సిద్ది పేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజ హరికృష్ణ తెలిపారు. జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ ప్రత్యేక కృషితో సిద్దిపేట అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 9 కొత్త గ్రామపంచాయతీల కోసం కోటి 80 లక్షలు 10 కొత్త అంగన్వాడీల కోసం 80 లక్షలు నిధులు విడుదల అయ్యాయాన్ని అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సిద్ధపేట అభివృద్ధి నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని అన్నారు. గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో సిద్దిపేట అభివృద్ధి నిధులు వారి స్వార్థ ప్రయోజనాల కోసం నాయకులు అభివృద్ధి చెందారని వందల కోట్ల రూపాయలు సంపాదించుకొని ప్రజల సొమ్ము దోచుకొని అభివృద్ధి జరిగిందని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. సిద్దిపేట పట్టణం లో ఏ వార్డుకు వెళ్లిన చెత్తాచెదారంతో దర్శనమిస్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సిద్దిపేట అభివృద్ధి చేయాలని సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి కొండ సురేఖ ప్రత్యేక నిధులు మంజూరు చేస్తూ సిద్దిపేట అభివృద్ధి కి కృషి చేస్తున్నారన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పేద సామాన్య ప్రజలకు నేరుగా అందుతున్నాయని ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని వారి కళ్ళల్లో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే రోజుల్లో గ్రామాలలో సిద్దిపేట పట్టణం లో 43 వార్డు లలో ప్రత్యేక నిధులు మంజూరు కోసం కృషి చేస్తూ సిద్దిపేట పట్టణ అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కొండ సురేఖ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు బొమ్మల యాదగిరి, రాష్ట్ర మైనారిటీ నాయకులు కలీముద్దీన్ అహ్మద్, డిసిసి మహిళా అధ్యక్షులు బుద్ధం లక్ష్మి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దాస అంజన్న, వహీద్ ఖాన్, షాబుద్దీన్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రెసిడెంట్ వాహబ్,గాయసుద్దీన్,వెంకట్ రెడ్డి, కొత్త మహిపాల్ రెడ్డి ఎర్ర మహేందర్, జనార్దన్ రెడ్డి,అజమాత్,ప్రవీణ్, మల్లేశం, కవిత, తదితరులు పాల్గొన్నారు,




## అర్హులైన రైతులందరికీ పట్టాలు మంజూరు చేయాలి

- భూభారతిని స్వాగతిస్తున్నాం సత్వరమే సమస్యలు పరిష్కరించండి
- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్
- సీపీఐ ఆధ్వర్యంలో చేర్యాల తహశీల్దార్ కు వినతి

**చేర్యాల :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన నూతన ఆర్ఓఆర్ భూ భారతి చట్టన్ని స్వాగతిస్తున్నామమని, వెంటనే రైతుల సమస్యలు పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ అధికారులను కోరారు. బుధవారం చేర్యాల పట్టణంలోని రైతు వేదిక వద్ద నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ దిలీప్ నాయక్ కు సిపిఐ నాయకులు మెమోరాండం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా వేలాది మంది రైతులు భూ సమస్యల పరిష్కారం కోసం ఎదురు చూస్తున్న నేపధ్యంలో నేడు జరుగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకున్న ప్రతీ రైతు సమస్యను పూర్తి స్థాయిలో పరిశీలించి నిర్ణీత కాల వ్యవధిలో భూ సమస్యలు పరిష్కరించి రైతులకు పెట్టా దార్ పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరారు. రైతులు భూస్వాముల వద్ద కొనుగోలు చేసి సాదా బైనామ కాగితలతో కబ్జాలో ఉంటూ పంటలు పండించుకుంటున్న వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలని, ప్రభుత్వం గతంలో నిరుపేదలకు పంపిణీ చేసిన భూముల్లో పట్టాలు లభించని రైతులకు పెట్టా సర్టిఫికేట్లు జారీ చేసి పాస్ పుస్తకాలు ఇవ్వాలని, పాత పట్టాదార్ పాస్ పుస్తకాలు ఉండి కబ్జాలో ఉన్న రైతుల భూములకు కబ్జా పంచనామా నిర్వహించి పట్టాలు ఇవ్వాలని, గతంలో ధరణి ద్వారా వచ్చిన భూ సమస్యలను, కోర్టు పరిదిలో ఉన్న సమస్యలను ఇరువురు రైతుల ఏకాభిప్రాయం మేరకు పట్టాలు మార్పిడి చేసుకునే విధంగా చూడాలన్నారు. గతంలో రైతులు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ కలిగి ఉండి మ్యూటేషన్ కాకుండా పిండిగ్ లో ఉన్న రైతుల సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. భూ భారతిలో దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతు సమస్యను నిర్ణీత కాలంలో సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులను కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామగల్ల నరేష్, మండల కోశాధికారి నంగి కనకయ్య, మండల కౌన్సిల్ సభ్యులు గజ్జల సురేందర్,కందూరి నాగరాజు, గోమవరపు నరసయ్య, అందే యాదవ్వ, రైతులు పాల్గొన్నారు.

## తెరుచుకున్నాయి పాఠశాలలు

స్వాగతిస్తున్నాయి కాగితపు చ ప్పళ్ళు
అస్తమించెను భానుడి భగభగలు
మురిపించెను మృగశిర ముసురుతో
ఎదురు చూస్తున్నాయి బడులు విద్యార్థుల కోసం
బుడిబుడి అడుగులతో బడికి రా
మీ భవిష్యత్తు కోసం
కన్నవారి కలలు పండించ
నీ భవిష్యత్తు ఉన్నతికై బడికి రా
పాఠశాలలు కావవి
నిన్ను జ్ఞానిగా మలిచే ప్రయోగశాలలు
నిన్ను విజ్ఞానిగా మలిచే సద్గురువుల నీడలో
విశ్రమించక శ్రమిస్తే విజయం నీదే
నీ ప్రతిభ దేశానికి వికాసం కావాలి
మీ యశస్సు కన్నవారి
చిరునవ్వు కావాలి .



రచయిత
బీరుకూరి శివకుమార్
హిందీ అధ్యాపకులు
కొండపాక సాంఘిక
సంక్షేమ గురుకుల
పాఠశాల

## మానవత్వాన్ని చాటుకున్న చిన్ననాటి స్నేహితులు..

- బాధిత కుటుంబానికి రూ. 20,000 ఆర్థిక సహాయం అందజేత
- అనారోగ్యంతో చనిపోయిన స్నేహితున్ని కుటుంబాన్ని తోటి స్నేహితులు ఆర్థికంగా అదుకున్నారు


**నంగునూరు జూన్ 11 సిద్దిపేట పవర్**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అంక్షాపూర్ గ్రామానికి చెందిన తాళ్ళపల్లి భుమయ్య గౌడ్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య, పిల్లలు ఒంటిరి కావడంతో వారిని ఆదుకునేందుకు నిర్ణయించిన భుమయ్య చిన్ననాటి స్నేహితులు 20,000 ఆర్థికంగా సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు నంగునూరు మండలం నర్మేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన 19951996 బ్యాచ్‌కు చెందిన తోటి స్నేహితులు బుధవారం రూ.20,000 సేకరించి ఆర్థిక సహాయాన్ని భుమయ్య కుటుంబానికి బుధవారం అందజేసి ఆదుకున్నారు. భవిష్యత్‌లో కూడా అండగా ఉంటామని వారు భరోసాను కల్పించడంతో బాధితుడి కుటుంబానికి ఎంతో మనోధైర్యాన్ని ఇచ్చింది. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు నాగరాజు సంతోష్ మంజుల బోంగోని శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## గజ్వేల్ లో బాలాజీ న్యూరో హాస్పిటల్ ప్రారంభం

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం:** గజ్వేల్ మండలం పిడిచెడ్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ న్యూరో హాస్పిటల్ బుదవారం ఘనంగా ప్రారంభించారు. ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి బాలాజీ న్యూరో హాస్పిటల్ ప్రారంభించారు. యాజమాన్యాలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బాలాజీ న్యూరో హాస్పిటల్ డాక్టర్లు మాట్లాడుతూ గజ్వేల్ పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో బాలాజీ హాస్పిటల్ ప్రారంభించడం జరిగిందని అనుభవజ్ఞులైన డాక్టర్లతో నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు. కాలేయ సంభంధిత వ్యాధులు నరాల బలహీనత వంటి వ్యాధులుకు చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీకృష్ణ వర్ధన్ రెడ్డి, యాజమాన్యం లింగ కనక ప్రసాద్, యావగారి సంతోష్ రెడ్డి, కర్రే సాయిలు, గుర్రాల కృష్ణమూర్తి,ఆర్ యం పి డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం

**అక్బర్ పేట/భూంపల్లి : 11 జూన్,**

అక్బర్ పేట భూంపల్లి మండలం లోని పోతారెడ్డి పేట గ్రామంలో బుధవారం రోజు అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా పోతారెడ్డిపేట గ్రామంలో అంగన్వాడీ సెంటర్ లో బడి బాట కార్యక్రమం నిర్వహించరు,.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ శారదా మరియు అంగన్వాడీ ఆయా పిల్లల తల్లి దండ్రులు పాల్గొని ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శారదా మాట్లాడుతూ జూన్ నెలలో పది తేదీ నుండి పడిగేడు తేదీ వరకు ఈ కార్యక్రమం చేస్తారని తెలిపారు.ఇందులో భాగంగా మూడు సంవత్సరాల నుండి నుండి పిల్లలను అంగన్వాడీ సెంటర్ చేర్చడానికి పిల్లల తల్లీ దండ్రులకు అవగాహనా చేసి ప్రవేటు కన్నా ప్రభుత్వం పాఠశాల మేలు అనే నినాదంతో ప్రవేట్ పాఠశాల లో చేర్చాలి అనే తల్లీ దండ్రులకు కౌన్సిలింగ్ చేసి వారి పిల్లలను అంగన్వాడీలో చేర్చాలని చెప్పారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ శారదా,ఆయా మరియు తల్లీ దండ్రులు పాల్గొన్నారు.

